# తల్లి ప్రాణాలు

★ వీటూరి భానుమూర్తి ★

"ఈ సంవత్సరంలో ఒక్కరోజయినా సెలవు తీసుకోలేదు - క్రిందటి సంవత్సరంలో 17 రోజుల సెలవుంది-ఇప్పటికి మొత్తం 25 రోజుల సెలవుంది-25 రోజుల సెలవుకి నేను అర్హుడిని-ఇప్పుడు నా తల్లి జబ్బుచేసి, చావు బ్రతుకుల మీద ఉంది-దయచేసి నా సెలవు గ్రాంటు చెయ్యండి-నా కోరిక-పోనీ అధమం 10 రోజులయినా మంజూరు చెయ్యమని కోరుతున్నాను-" అని సన్యాసిరావు తన ఆఫీసరుని కోరాడు-తన కొచ్చిన తంతి చూపిస్తూ—

"ఏమీ లాభం లేదోయ్, మిష్టర్ రావు-షార్ట్ ఆఫ్ స్టాఫ్. అందరూ ఒకేసారి సెలవుతీసుకొనిపోతే ఇక్కడ పనిచేసేదెవరు చెప్పు? నువ్వే చెప్పు? ఎవరయినా ఒక్కరు తిరిగివచ్చాక నువ్వు సెలవుమీద వెళ్ళవచ్చు—నా కభ్యంతరం ఏమీ లేదు-వెళ్ళు. నీ పనిచూసుకో-" అన్నాడు-ఆ గజిటెడ్ ఆఫీసరు—

"సార్-నా తల్లి ప్రాణాలు ఘడియల్లో ఉన్నాయి-(కన్నీరు పెట్టుకొని) తమరెలాగునయినా నాకిప్పుడు సెలవు గ్రాంటు చెయ్యాలి. తమ కాళ్ళమీద పడుతాను - కడపటిసారి నా తల్లి ప్రాణాలుండగా చూచే భాగ్యం గలుగజేయండి-ఒకటిన్నర సంవత్సరాలయింది ఆమెను చూచి-"

ఒక సిగరెట్టు దమ్ముకొట్టి "నువ్వు పదిసార్లు అడగనవసరం లేదు-ఇప్పుడు వీలులేదు - నువ్వు ప్రీఅరేంజిమెంటు చేసి ఈ టెలిగ్రాం తెప్పించావని నా కనుమానం-ఏమయినా సరే-నువ్వుగూడ ఇప్పుడు వెళ్ళిపోతే గవర్నమెంటుకి నష్టం-పనంతా పెండింగ్‌లో పడిపోతుంది - ప్రస్తుతం నీకు సెలవు వీల్లేదు-ఇంపాజిబుల్-ఊఁ-పో! నీ పని చూసుకో."

సన్యాసిరావుకి పిచ్చెక్కిపోతోంది-పట్టలేని దుఃఖం-రౌద్రం-ఆవేశం-ఒకదానిమీద మరొకటి-



అతన్ని ముంచేస్తున్నాయి - ఆగలేకపోయాడు-అక్కడ నిలబడలేకపోయాడు-చర్రుమని అక్కడినుండి వచ్చేశాడు-తల గిర్రుమని తిరిగిపోతోంది-తిరిగి తన ఆఫీసరు దగ్గరకు వెళ్లాడు మతి పోయిన సన్యాసిరావు—

"మిష్టర్ మూర్తి! ఇదిగో! చూడు-ఇది నా ప్రీఅరేంజ్‌డ్ టెలిగ్రాం-నా తల్లికి ప్రాణాల మీద కొచ్చాయని టెలిగ్రాం నేనే ఇమ్మన మన్నాను - నువ్వే ఇచ్చావు-సరేనా? బి.ఏ. ఆనర్సు పాసయి ఈ చచ్చు నవుకరీలో చాలీ చాలని జీతంమీద 5 సంవత్సరాలనుంచీ ఏడుస్తున్నాను-సగం ఆకలితో సూర్యోదయంనుంచీ సూర్యాస్తమయంవరకూ ఒక్క నిమిషమయినా విశ్రాంతిలేకుండా ఇలా ఏడుస్తున్నాను-నువ్వా-? నా తాతలనాటి మెట్రిక్యులేషను పాసయావో, లేదో - నీకే తెలియదు - అలాంటివాడివి - ఈ నాసు వట్టివేళ్ళ తడకలమధ్య—ఎలక్ట్రిక్ పంకాక్రింద కుషన్ ఛైరుమీద కూర్చొని-రోజుకి రెండు డబ్బాల గోల్డుఫ్లేక్ సిగరెట్లు పీలుస్తూ-అంతేగాదు ఒకటిన్నర పెటువార్సు బుడ్డిగూడా త్రాగుతూ-1 వ తేదీ వచ్చేసరికి తొమ్మిది వందల రూపాయిలు గణిస్తున్నానుగదా అనే గర్వంతో విర్రవీగుతూ టింగ్ టింగ్ మని కాలింగ్ బెల్ కొట్టుతూ బంట్రోతులను పిలచి ఇష్టమొచ్చినట్లుగా తిట్టడమా? నాలాంటి నిర్భాగ్యులని ఇలా ఏడిపించడమా? నా తల్లికి ప్రాణాలమీది కొచ్చిందని 10 రోజులు సెలవుకోరి నీ కాళ్ళమీదపడిన అభాగ్యునకిదేనా నీ ఉపకారం? ఇదే నా నీ అధికారం! కసాయివాడికయినా కొంచెం గుండె ఉంది. నీకదిలేదు-అత్తా ఒక ఇంటి కోడలే అన్నట్లుగా నీవు ఒకానొకప్పుడు నాలాంటి గుమాస్తావే! నీకూ ఈ దరిద్ర గుమాస్తాల కష్టాలు తెలుసుననుకున్నా-తీసుకో. ఇదుగో-ఇదే-నా-రాజీనామా" అంటూ పిచ్చి ప్రేలాపనలా ప్రేలుతూ ఆ పిచ్చి సన్యాసిరావు తన ఆఫీసరును ఒక్క లెంపకాయకొట్టి ఒక్క ఘడియలో తన ఆఫీసు వదలిపోయాడు. ఘడియల్లో

ఉన్న తన తల్లిని చూచేదానికి. "ఓ! ఆఫీసరు—గవర్నమెంటు ఆఫీసరు-గజెటెడ్ ఆఫీసరు—తమ గుమాస్తాలని బానిసలుగా చూస్తూన్నారు. ఈ పాడు ప్రపంచంలో ఇంకా ఇలాంటి నాలాంటి బానిసలు కోట్లుకోట్లుగా, చీమల పుట్టలవలె ఇంకెందరు ఇట్టి నీచస్థితిలో ఉన్నారోగదా! అయ్యో! రామా!" అని పిచ్చివాగుడు వాగుతూ ప్రయాణం సాగించాడు. చివరకు ముగించాడు. తన గ్రామం తన ఇల్లు చేరాడు సన్యాసిరావు.

"అమ్మా"..."అమ్మా" ... "మాట్లాడవేమే తల్లీ! ఒక్క మాట మాట్లాడవూ? కన్ను తెరచి నన్నొకసారి చూడవూ? నేను ... సన్యాసిరావుని, బాబులుని. నిన్ను ప్రాణాలుండగా చూద్దామని ఆత్రుతతో వచ్చానే తల్లీ చూడు చూడమ్మా ఒక్కసారి..."

"అయ్యో! తల్లీ! నన్ను వదలిపెట్టిపోయావా? నాన్న నిన్నూ నన్నూ వదలిపెట్టిపోయాడు. నువ్వు నన్ను వదలిపోయావా? మరి నే నెవరిని వదలిపెట్టిపోనే తల్లీ? నాకింకెవరున్నారే తల్లీ! వదలిపోడానికి? ఎక్కడికి పోయావో చెప్పవూ? ఈ దౌర్భాగ్య సన్యాసిని వదలి ఎక్కడికి పోయావు? చెప్పు తల్లీ చెప్పు! నేనూ వస్తాను నువ్వున్నచోటికి. అయ్యయ్యో-మాట్లాడవూ? కడపటిసారయినా మాట్లాడవూ-నీ కడపటిమాట ఏమిటో మళ్ళా చెప్పవూ నాకు. అమ్మా... నేనే...సన్యాసినే...ఈ సన్యాసిని ఈ ప్రపంచంలో పాడుప్రపంచంలో బానిస ప్రపంచంలో దుఃఖప్రపంచంలోకి నువ్వే తీసుకొచ్చావు. ఇప్పుడు తిరిగి నన్ను నువ్వే తీసుపో నువ్వున్నచోటికి-అమ్మా...మాట్లాడవే తల్లీ ...ఒక్కమాట..." సన్యాసిరావు తల్లికడుపుమీద తన తల వాల్చి గుండె, తలబాదుకుంటూ ఏడుస్తూన్నాడు-పాపం!

కారుమబ్బులు కొంప మునిగిపోయినట్లుగా చొచ్చుకు పోతున్నాయి-ఉరుములు-పిడుగులతో రాళ్ళవర్షం-పటపటమని విరిగిపడిపోతున్నాయి ఆ చెట్టుమ్రాకులు రివ్వుమని వీచేగాలికి తాళలేక-ఆ నల్లని పాడు మేఘాలు ఆకాశమంతా అలుముకు పోయాయి.


**Othello**
**CARBON PAPER**




ఏ ఇతర రకాన్నైనా ధిక్కరించగల
పెన్సిల్ కార్బన్ కాగితం!

అరటావు సైజ్,
ఒకప్రక్క మబ్బురంగు.

చిల్లర: టోకు

వ్యాపారానికి విచారించుడు.
వి. పెరుమాళ్లుచెట్టి అండ్ సన్సు
స్ట్రింగర్ స్ట్రీట్ మద్రాసు 1.

ads.129.

**V. PERUMALL CHETTY & SONS.**
**5. STRINGERS STREET, G.T. MADRAS**